


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

## కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

గురువారం 11 జూలై 2024 9పేజీలు


# కడుపు కోత మిగిల్చిన నిర్లక్ష్యం...

## - సెప్టిక్ ట్యాంక్‌లో పడిన బాలుడు..- చికిత్స పొందుతూ మృతి...





**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

బతుకుతెరువు కోసం జిల్లాకు వచ్చిన కుటుంబానికి ప్రభుత్వ ఆసుపత్రి అధికారులు సిబ్బంది నిర్లక్ష్యంతో కడుపుకోతను మిగిల్చారు. మహబూబాబాద్ జిల్లా కోరవి మండలం సుదనపల్లి గ్రామానికి చెందిన రాములమ్మ శ్రీనివాసులు బతుకు తెరువు కోసం పెద్ద పెల్లికి వచ్చి భవన నిర్మాణ కార్మికులుగా పనిచేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నారు. సోమవారం అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స కోసం శ్రీనివాస్ ప్రభుత్వ ఆసుపత్రి కి చికిత్స నిమిత్తం రాగా శ్రీనివాస్ కుమారుడు జాన్ వెస్లీ మంగళవారం ఉదయం ఆడుకుంటూ వెళ్లి ఆసుపత్రి ఆవరణలోని సెప్టిక్ ట్యాంక్ హోల్ లో పడి తీవ్ర అస్వస్థకు గురై కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం (మిగతా 2లో)

# ఆపరేషన్ ముస్కాన్‌ను పకడ్బందీగా నిర్వహించాలి

## - బాల కార్మికులను గుర్తించండి - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాన్ని అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. ఈ నెల 31 వరకు నిర్వహించనున్న ఆపరేషన్ ముస్కాన్ (మిగతా 2లో)













# కడుపు కోత మిగిల్చిన నిర్లక్ష్యం..

**(మొదటి పేజి తరువాయి)**

మృతి చెందాడు. ప్రభుత్వ ఆసుపత్రి అధికారులు సిబ్బంది విధులలో నిర్లక్ష్యం వ్యవహరిస్తుండడంతో ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయి. అచేతన స్థితిలో ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల అధికారులు సిబ్బంది చూపించే నిర్లక్ష్యంతో రోగులు ప్రాణాలు కోల్పోతున్నారు. ఆసుపత్రి పై ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపంతో సిబ్బంది తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఆసుపత్రిలో భద్రత, పారిశుద్ధ్యం పై ఉన్నతాధికారులు ప్రత్యేక చర్యలు తీసుకొని ఉంటే ఇలాంటి ఘటన చోటు చేసుకునే అవకాశం ఉండేది కాదని మృతుని బంధువులు ఆసుపత్రికి వచ్చిన రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆసుపత్రిని పర్యవేక్షించాల్సిన అధికారులు, వైద్యులు తమ ప్రైవేట్ క్లినిక్లలో రోగులకు చికిత్స చేయడంలో నిమగ్నమై ఉంటున్నారంటూ ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# ఆపరేషన్ ముస్కాన్ ను పకడ్బందీగా నిర్వహించాలి

**(మొదటి పేజి తరువాయి)**

కార్యక్రమంపై స్త్రీ శిశు సంక్షేమ, పోలీసు, కార్మిక శాఖ అధికారులతో పాటు పలువురు అధికారులతో బుధవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటి నుంచి తప్పిపోయిన, పారిపోయిన, బిక్షాటన చేసే 14 సంవత్సరాల లోపు చిన్నారులను గుర్తించి తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. తర్వాత వారికి విద్యాబుద్ధులు నేర్పించేందుకు పాఠశాలల్లో చేర్పించాలని పేర్కొన్నారు. అలాగే షాపింగ్ మాల్లు, వివిధ దుకాణాలు, అపార్ట్మెంట్లు, వివిధ ప్రాంతాల్లో పని చేసే బాల కార్మికులను గుర్తించాలని సూచించారు. బాల కార్మికులను పనిలో పెట్టుకునే నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అవసరమైతే కేసులు బుక్ చేయాలని సూచించారు. బాల కార్మికులకు సంబంధించిన సమాచారం తెలిస్తే అధికారులు వెంటనే వెళ్లి తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అదేవిధంగా నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని సూచించారు. ఐసిడిఎస్, పోలీసు, కార్మిక శాఖ అధికారులు నిరంతరం అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. బాల కార్మికులకు సంబంధించిన వివరాలు అందించేందుకుగాను ఒక ఫోన్ నెంబర్ ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆ ఫోన్ నెంబర్ పై జిల్లాలో అన్ని పట్టణాలు, గ్రామాలు, వాడవాడనా విస్తృతంగా ప్రచారం కల్పించాలని సూచించారు. చిన్నారులు పనిలో కాదు బడిలో ఉండాలని గ్రామ గ్రామాన అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు మంచి విద్యాబుద్ధులు నేర్పిస్తూ వారిని ఉన్నతవంతులుగా తీర్చిదిద్దాలని సూచించారు. ఇప్పటివరకు ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో ఎంతమంది చిన్నారులను గుర్తించారు.. వారి సంరక్షణ.. తీసుకున్న చర్యలు.. కేసులు నమోదు తదితర వివరాలను జిల్లా కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో సీడబ్ల్యూసీ చైర్ పర్సన్ ధనలక్ష్మి, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ శామ్యూల్, బీసీడీవో అనిల్ ప్రకాష్, డిసిపిఓ శాంత, డిఐఓ సాజిదా హత హరి, టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రవీందర్, సీడబ్ల్యూసీ మెంబర్ కళింగ శేఖర్, చైల్డ్ హెల్ప్ లైన్ జిల్లా కోఆర్డినేటర్ సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలను వెంటనే నేరవేర్చాలి

**సూర్య తిమ్మాపూర్**



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నేరవేర్చాలి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మాతంగి శంకర్, ఆశ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) మండల అధ్యక్షులు నాయిని రజిత అన్నారు.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కోర్కెల దినంగా తిమ్మాపూర్ మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ హెచ్ స్కీం బడ్జెట్ పెంచాలి. ప్రైవేటీకరణ చేయకూడదని ఆశాలకు నష్టం కలిగించే ఎగ్జామ్స్ ను కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని అన్నారు. వెంటనే రైతు భరోసా ఇవ్వాలని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళ కు 2500/- ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆశాలదరికి ఎగ్జామ్స్ పెట్టాలనే నిర్ణయాన్ని విరమించుకోవాలని అన్నారు. అశాలకు కనీస వేతనం 26,000/-లు పిఎఫ్ ఈఎస్ఐ తదితర చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఉపాది కార్మికులకు రోజు కూలీ 600/-ఇవ్వాలని, సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు . కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోర్టులను రద్దు చేయాలి... ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని అన్నారు. అనంతరం తహశీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మాతంగి శంకర్, (సిఐటియు) ఆశ మండల అధ్యక్షురాలు నాయిని రజిత, జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి కాల్వ సురేష్ యాదవ్, కమదం వెంకటలక్ష్మి, కిన్నెర జ్యోతి, బొర్ర అనిత, కండే లక్ష్మి ,కవ్వంపల్లి స్వప్న, ఆడిచెర్ల రజిత, గాజుల భవాని ఎం.స్వరూప,ఎం.మమత, పి.రమ,కే.అరుణ, ఎం,లలిత,ఎం.రాజేశ్వరి, జి.సరోజ, ఎస్.పద్మజా,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బి.సి యువజన సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా తిరుపురం రాంచందర్

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణానికి చెందిన తిరుపురం రాంచందర్ ను బిసి యువజన సంఘం జగిత్యాల జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమించినట్టు రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి అలిశెట్టి ఈశ్వరయ్య, బి.సి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, జగిత్యాల జిల్లా బిసి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు మారిశెట్టి సూర్యప్రకాష్, జగిత్యాల నియోజకవర్గ అధ్యక్షురాలు బండపెల్లి మల్లీశ్వరి వారిని కలిసి అభినందించారు.

## బేతిగల్ లో గంజాయి పై అవగాహన సదస్సు

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం బేతిగల్ గ్రామంలో ఎస్ఐ తోట తిరుపతి ఆధ్వర్యంలో గంజాయి పై అవగాహన సదస్సు కార్యక్రమంలో జమ్మికుంట రూరల్ సిఐ కోరే కిషోర్ బస్టాండ్ కూడలి వద్ద విద్యార్థులను, గ్రామ ప్రజలను ఉద్దేశించి వారికి గంజాయి పై అవగాహన సదస్సు నిర్వహించి మాట్లాడుతూ.... ఈ అవగాహన సదస్సు కార్యక్రమంలో ఎక్కువగా గంజాయి తీసుకునేవారు 18 - 25 సంవత్సరాల యువకులు ఎక్కువగా పట్టుబడుతున్నారని తెలిపారు. ఈ గంజాయి కి అలవాటు పడడం వల్ల ఒక మనిషి యొక్క ప్రవర్తన మూడు నెలల్లో మారిపోతుందని, దాని ద్వారా అతని చుట్టు ప్రక్కల ఉండే తోటి మిత్రులు, గ్రామ ప్రజలతో అసభ్యంగా ప్రవర్తించడం జరుగుతుందని పేర్కొన్నారు. లేనిపోని విషయంలో తలదూర్చడం, ప్రతి విషయంలో గొడవలకు వెళ్లడం లాంటివి చేస్తూ ఎక్కడ కూడా ప్రతి విషయంలో వీరి ప్రవర్తన మారిపోతూ ఉంటుందని అన్నారు. ఎక్కువగా వీరు రాత్రి 9 గంటల నుండి 11 గంటల వరకు తిరగడం జరుగుతుందని, ప్రతి గ్రామంలో వీరిపై ప్రత్యేక నిఘా పెట్టడం జరుగుతుందని తెలిపారు. అలాగే కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇలాంటి వ్యక్తులు మీకు ఎక్కడైనా అనుమానస్పదంగా కనిపిస్తే మీరు నేరుగా వచ్చి పోలీస్ స్టేషన్ లో సంప్రదించవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ తోట తిరుపతి, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## కోతి రాంపూర్ వద్ద ప్రమాద నివారణకు చర్యలు చేపట్టండి

**- ఆర్ అండ్ బి, మున్సిపల్ అధికారులకు స్థానిక ప్రజల వినతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పట్టణం కోతిరాంపూర్ సుజుకి షోరూం వద్ద ప్రధాన రహదారిలో అనునిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని, ఇక్కడి ప్రాంతంలోప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు ఆర్ అండ్ బి, మున్సిపల్ అధికారులకు వినతి పత్రం సమర్పించారు. ప్రధానంగా కొతిరాంపూర్ సుజికి షోరూం దగ్గర యూ టర్న్ వద్ద అనేక రోడ్డుప్రమాదాలుజరుగుతున్నాయని, ముఖ్యంగా ఇట్టి రహదారి మీదుగా అనునిత్యం వేలాదిమంది వరంగల్, హైదరాబాదు లాంటి మహనగరాలకు రాకపోకలు కొనసాగిస్తున్నారని , ప్రధానంగా వేగ నియంత్రణ సూచికలు లేని కారణంగా, ఇక్కడి ప్రాంతంలో ఉన్న యూటర్న్ వద్ద పలువురు వాహనదారులు తీవ్ర గాయాల పాలవడమే కాకుండా మరణించిన సందర్భాలు ఉన్నాయన్నారు. ముఖ్యంగా వాహనాల వేగాన్ని తగ్గించడానికి స్పీడ్ బ్రేకర్స్ కానీ ,జీబ్రా లైన్స్ లాంటివి ఏర్పాటు చేయించగలరని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు. వినతిపత్ర సమర్పించిన వారిలో మాసం గణేష్, నరేష్, కమలాకర్, సతీష్, , సతీష్, ప్రశాంత్ ఉన్నారు.

## క్షేత్ర పర్యటనలతో విజ్ఞానం

**సూర్య, హుజురాబాద్**



విద్యార్థులు పుస్తక పఠనంతో పాటు క్షేత్ర పర్యటనలు చేసినప్పుడు విజ్ఞానం పొందుతారని న్యూ కాకతీయ హైస్కూల్ కరస్పాండెంట్ బద్దుల రాజ్ కుమార్ అన్నారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలోని చేనేత సంఘాన్ని పాఠశాల విద్యార్థులు సందర్శించారు. ఈ సందర్భంగా చేనేత కార్మికులు చేస్తున్న పనులను ప్రత్యక్షంగా చూసి వివిధ విషయాలను అడిగి తెలుసుకున్నారు. బట్టలను ఏ విధంగా తయారు చేస్తారు అనే విషయాలను వారు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు గోపాల్, వెంగళరావు, శ్రీనివాస్, బత్తుల లావణ్య, శైలజ తదితరులు పాల్గొన్నారు.

## మహానంది జాతీయ అవార్డు కు ఘన సన్మానం.

**సూర్య,రాయికల్**



యూత్ డెవలప్మెంట్,సామజిక సేవా రంగంలో మహానంది జాతీయ అవార్డు పొందిన రేగుంట గ్రామానికి చెందిన గనవేని మల్లేష్ యాదవ్ ని ఇటిక్యాల గ్రామ బిఆర్ఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాయికల్ మండల మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వేణు,నాయకులు మాట్లాడుతూ జగిత్యాల జిల్లా వ్యాప్తంగా ఆపదలో ఉన్న కుటుంబాలను తనవంతుగా ఆదుకుంటూ యువకులు ఆర్థికంగా స్వతహాగా ఎదిగేందుకు స్కిల్ డెవలప్మెంట్ పై అవగాహనా సదస్సులు నిర్వహించి,పలు రకాల సేవలు అందించిన మల్లేష్ యాదవ్ జాతీయ అవార్డు పొందడం అభినందనీయమని,జిల్లాలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇటిక్యాల గ్రామ శాఖ అధ్యక్షుడు వెల్మల ప్రతాప్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి నాయిని శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ మరిపెల్లి నారాయణ గౌడ్, మాజీ ఎంపీటీసీ పోతవేణి రాజేందర్ గౌడ్, మాజీ గ్రామ అధ్యక్షుడు రొట్టె శ్రీనివాస్,సీనియర్ నాయకులు డాక్టర్ రఘునాథ్,వార్డ్ మెంబర్లు సిరికొండ రాజేందర్, కండ్లి కనకయ్య,నేరెళ్ళ లస్మ య్య ,సింగిల్ విండో డైరెక్టర్ కాట్లే రాజారెడ్డి, నేతుల సోమయ్య,అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.2.10 లక్షల ఎల్వోసీ చెక్కు మంజూరు చేసిన మంత్రి

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం నవాబుపేట గ్రామానికి చెందిన కొట్టే రాజయ్య కి రూ.2.10 లక్షల ఎల్వోసీ ని తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరు చేయించారు. కొట్టే రాజయ్య కి గుండె సర్జరీ సమస్యకు సంబంధించి నిమ్స్ ఆస్పత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలుపగా వెంటనే సిఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి 2 లక్షల 10వేల ఎల్వోసీ మంజూరు చేయించి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు వారికి హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరిగింది. రూ.2.10 లక్షల ఎల్వోసీ ని మంజూరు చేయించి అండగా నిలిచిన మంత్రి శ్రీధర్ బాబుకి వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## పదవిలో ఉన్నా లేకున్నా ప్రజాసేవ చేస్తాం

**సూర్య, సెంటినరీ కాలనీ**



పదవిలో ఉన్నా లేకున్నా ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు చేస్తామని అలాగే రామగిరి మండలంలోని ముస్త్యాల మరియు సుందిళ్ల గ్రామాల్లోని పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు పండ్లు పంపిణీ కొనసాగిస్తామని ముస్త్యాల తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజు అన్నారు. బుధవారం రామగిరి నంబమ్మ, కన్నం బొందయ్య ల జ్ఞాపకార్థంగా విద్యార్థిని విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. తాను సర్పంచ్ గా ఉన్న సమయంలో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేయడం జరిగిందని దాన్ని అలాగే కొనసాగిస్తామని గత ఐదు సంవత్సరాలుగా విద్యార్థిని విద్యార్థులకు పండ్లు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి బుధవారం ఆయా పాఠశాలల్లో సుమారు 400 మంది విద్యార్థులకు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ బుధవారం పండ్లు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. సమాజ సేవ చేసే వాళ్లకు పదవుల తో సంబంధం లేదని అన్నారు మరియు ప్రతి బుధవారం విద్యార్థులకు పండ్ల పంపిణీ ఉంటుందని లావణ్య అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కనీస వేతనాల కోసం కదం తొక్కిన కార్మికులు, ఉద్యోగులు

**సూర్య, హుజురాబాద్**

కనీస వేతనాలు తమకు ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన స్పందించకపోవడంతో సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం హుజురాబాద్ లో కార్మికులు, ఉద్యోగులు కదం తొక్కారు. సిఐటియు ఆధ్వర్యంలో హుజురాబాద్ పట్టణంలో గ్రామపంచాయతీ కార్మికులు, ఆశా వర్కర్లు తమ డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ ప్లకార్డులు పట్టుకొని ర్యాలీ తీసి తహాశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం తహాశీల్దార్ విజయ్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారులకు వచ్చాక ప్రైవేటీకరణ విధానాలను వేగంగా అమలు చేస్తున్నదని అన్నారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే నాలుగు లేబర్ కోడ్



లను అమలు చేస్తామని బిజెపి ప్రభుత్వం ప్రకటించిందని, బొగ్గు బ్లాక్ లో వేలానికి పూనుకున్నదని, ఈపీఎఫ్ సకాలంలో చెల్లించని యాజమాన్యాలకు విధించే జరిమానాలను భారీగా తగ్గించిందని అన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను విరమించుకోవాలని, గతంలో పార్లమెంట్ లో ఆమోదించుకున్న నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని, బొగ్గు బ్లాక్ ల వేలం రద్దు చేయాలని, ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలని, కనీస వేతనం రూ. 26,000 నిర్ణయించాలని, స్కీం వర్కును కార్మికులుగా గుర్తించాలని, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ వారిని పర్మినెంట్ చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆశలను వమ్ము చేసినది అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కె. రమేష్, మున్సిపల్ యూనియన్ ఎండి. అజ్జు, రాచపల్లి సరోజన, బొరగాల రాజ్ కుమార్, కదారి నర్సయ్య, రాజ్ కుమార్, రామగిరి సులోచన, రెంటాల రాజేశ్వరి, ఆశ యూనియన్ తాదూరి లత, కాళేశ్వరం పుష్పలత, జంగ రమాదేవి, ఎడమల్ల సుజాత, ముషం విజయలక్ష్మి, హమాలి యూనియన్ అధ్యక్షులు కొంకట చంద్రయ్య, కనకం రాజు, రాచపల్లి శంకర్, రవి, మాట్ల చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



# రాకెట్ బాల్ పోటీలలో సత్తా చాటిన జాన్సన్ కోరా విద్యార్థులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

నగరంలోని జాన్సన్ కోరా పాటశాల విద్యార్థులు ఈ నెల చెన్నైలో జాతీయ సాయి టోర్నమెంట్ అండర్ -17 రాకెట్ బాల్ పోటీలలో పాల్గొన్నారు. తెలంగాణ. రాష్ట్రం తరుపున జాన్సన్ కోరా పాఠశాల విద్యార్థులైన టి.సౌర్యతేజ శ్రీ చరణ్, బి. శివశంకర్ అత్యుత్తమ ప్రతిభ కనబరచి జాతీయ స్థాయి, రాకెట్ బాల్ పోటీల్లో ద్వితీయ స్థానం కైవశం చేసుకున్నారు .దీనికి గాను పాఠశాల చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరిక్రిష్ణ, వంగళ సంతోష్రెడ్డి రాకెట్ బాల్ జట్టుకు ప్రాతినిధ్యం వహించి విజయధుంధుభికి కారణమైన తోడ్పడిన విద్యార్థులను, తగిన శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు ప్రశాంత్ , ఆనంద్ లను శాలువా మెమొంటోలతో సత్కరించారు.

# జ్యోతిష్మతి కళాశాల విద్యార్థులకు టాస్క్ ద్వారా శిక్షణ కార్యక్రమాలు

**సూర్య తిమ్మాపూర్**

తిమ్మాపూర్ మండల పరిధిలోని జ్యోతిష్మతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (అటానమస్) కళాశాలలో 08-07-24 నుండి 10-07-2024 మూడు రోజులు పైథాన్ ప్రోగ్రాం శిక్షణ కార్యక్రమా నీ హైదరాబాద్ కు చెందిన టాస్క్ (తెలంగాణ అకాడమీ ఆఫ్ స్కిల్ అండ్ నాలెడ్జ్) టెక్నికల్ అసోసియేట్ ట్రైనర్ రత్నప్రియ కళాశాల విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారు పైథాన్ ప్రోగ్రాం యొక్క బేసిక్ నుండి అడ్వాన్స్ టెక్నాలజీ అంశాలను వెబ్, స్కాపింగ్, డి జాంగో మెదలగు అంశాల పైన శిక్షణ అతి సులువుగా కార్పొరేట్ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు పొందవచ్చు , కళాశాల చైర్మన్ జువ్వాడి సాగర్ రావు మాట్లాడుతూ కళాశాల విద్యార్థులు ఈ ప్రోగ్రాం ని బయట ట్రైనింగ్ తీసుకోవాలంటే పెద్ద మొత్తంలో ఖర్చు అవుతుందని భావించి, టాస్క్ లో రిజిస్టర్ చేసుకున్న విద్యార్థులకు కళాశాలలో ఉచితంగా టాస్క్ లోని అనుభవజ్ఞులైన ట్రైనర్ ద్వారా శిక్షణ ఇప్పిస్తున్నారు.కావున విద్యార్థిని విద్యార్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని అతి సులువుగా కార్పొరేట్ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు పొందాలని భవిష్యత్తులో మంచి ఉన్నతమైన స్థానాల్లో నిలవాలని కళాశాలకు తల్లిదండ్రులకు మంచి గుర్తింపు తీసుకురావాలని సూచించారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె ఎస్ రావు, విభాగాధిపతి డాక్టర్ జగదిషన్ కోఆర్డినేటర్ ఆర్ వెంకటేశ్వర్లు అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# అల్ఫోర్స్ లో డ్రగ్స్ అవగాహన సదస్సు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల నియంత్రణ గురించి బుధవారం వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ మెయిన్ క్యాంపస్ లో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉపేందర్ ఏ.సి.పి, ఆర్.ఎన్.సి.సి. కరీంనగర్ ముఖ్య అతిథిగా పాల్గోన్నారు. వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పిల్లలకు చదువు చేప్పిస్తున్నారు అని అన్నారు. వారి భవిష్యత్తును, వారి తల్లిదండ్రులను దృష్టిలో పెట్టుకొని డ్రగ్స్కు దూరంగా ఉండాలి అని అన్నారు. ఈ రోజుల్లో ఇంజనీరింగ్, మెడికల్ కళాశాలల్లో కూడా డ్రగ్స్ చలామణి అవ్వడము శోచనియం అని అన్నారు. విద్యార్థులు డ్రగ్స్ జోలికి వెళ్లకుండా ఉండాలని వెళ్ళేవారిని నియంత్రించడములో తోడ్పాడాలని అన్నారు. కృష్ణమూర్తి సి.ఐ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో గ్రామాలల్లో కూడా గంజాయి లభిస్తుంది. అని అన్నారు. దానికి యువత భానిస అవుతందన్నారు. యువకులు వారి జీవితంలో అనుకోని సంఘటనలు జరగడం వలన మత్తుపదార్థాలకు భానిసలు అవుతారు. మొదట అలవాటు అయి తరువాత వ్యసనం మారి వారి యొక్క జీవితం నిర్వీర్యం అవుతుందన్నారు. డా. వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్ ఒక మహామ్మరి అని దానికి జోలికి వెళ్లకుండా ఉండడమే మంచిదన్నారు. విద్యార్థులు ఎంతో కష్టపడి ర్యాంకులు సాధించి ఐ.ఐ.టి. ఎన్.ఐ.టి లలో సీట్లు సాధించి కుడా డ్రగ్స్ అనే మహామ్మరి కి తలవంచి వారి యొక్క బంగారు భవిష్యత్తును విద్యార్థి దశలోనే సర్వనాశనం చేసుకుంటున్నారు అని అన్నారు. ఈ సందర్భముగా తెలంగాణ ప్రభుత్వము డ్రగ్స్ నియంత్రణ కొరకై తీసుకుంటున్న చర్యలను అభినందించారు. ఈ కార్యక్రమములో త్రి. టౌన్ సి.ఐ శ్రీ జాన్రెడ్డి, అల్ఫోర్స్ కళాశాల ప్రిన్సిపాల్ సి. హెచ్ రాజేశం, అధ్యపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రానికి చెందిన తాళ్లపెల్లి సాయిలు ఇటీవల అనారోగ్యంతో మరణించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియ జేస్తూ యుప్ టీవీ అధినేత పాడి ఉదయ్ నందన్ రెడ్డి వారి అనుచరులచే బుధవారం తాళ్లపల్లి రాధమ్మకు రూ. 5000 ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వీణవంక మాజీ జెడ్పిటిసి దసారపు ప్రభాకర్, సమ్మిడ్ల చిట్టి, తాళ్లపెల్లి కుమారస్వామి, ఎల్లయ్య, రాజయ్య, దాసారపు లోకేష్, వంశీకృష్ణ, అశోక్, తోట్ల రాకేష్, కోరే రాకేష్, బుర్ర సాగర్, పస్తాం కుమార్, సిరిగిరి రాజశేఖర్ పాల్గొన్నారు.

# గడువు లోగా వన మహోత్సవం పూర్తి చేయాలి

**- ప్రత్యేక అధికారి జయశంకర్**

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి మండలంలో అన్ని గ్రామాలలో వన మహోత్సవం కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించారు. కార్యక్రమానికి మండల స్పెషల్ ఆఫీసర్ జయశంకర్ మండలంలోని రుక్మాపూర్, కాట్నపల్లి, సాంబయ్య పల్లి,గుమ్లాపూర్, కొలిమికుంట గ్రామాలలో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన వెంట ఎంపీడీవో వేణుగోపాల్, ఎంపీఓ రాజగోపాల్, ఏపీఎం నర్మద, ఏపీవో రాజు, టెక్నికల్ అసిస్టెంట్ జగదీష్, ఐకెపి సిసి శ్రీనివాస్, డాక్టర్ శైలేందర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండల స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా మండలంలోని అన్ని గ్రామాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. మండలంలో 50వేల మొక్కలు నాటవలసి ఉండగా ఇప్పటివరకు 13000 మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు.



## కనీస వేతనాల కోసం కదం తొక్కిన కార్మికులు, ఉద్యోగులు

**సూర్య, హుజురాబాద్**

కనీస వేతనాలు తమకు ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన స్పందించకపోవడంతో సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం హుజురాబాద్ లో కార్మికులు, ఉద్యోగులు కదం తొక్కారు. సిఐటియు ఆధ్వర్యంలో హుజురాబాద్ పట్టణంలో గ్రామపంచాయతీ కార్మికులు, ఆశా వర్కర్లు తమ డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ ప్లకార్డులు పట్టుకొని ర్యాలీ తీసి తహాశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం తహాశీల్దార్ విజయ్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారులకు వచ్చాక ప్రైవేటీకరణ విధానాలను వేగంగా అమలు చేస్తున్నదని అన్నారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేస్తామని బిజెపి ప్రభుత్వం ప్రకటించిందని, బొగ్గు బ్లాక్ లో వేలానికి పూనుకున్నదని, ఈపీఎఫ్ సకాలంలో చెల్లించని యాజమాన్యాలకు విధించే జరిమానాలను భారీగా తగ్గించిందని అన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను విరమించుకోవాలని, గతంలో పార్లమెంట్ లో ఆమోదించుకున్న నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని, బొగ్గు బ్లాక్ ల వేలం రద్దు చేయాలని, ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలని, కనీస వేతనం రూ. 26,000 నిర్ణయించాలని, స్కీం వర్కును కార్మికులుగా గుర్తించాలని, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ వారిని పర్మినెంట్ చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆశలను వమ్ము చేసినది అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కె. రమేష్, మున్సిపల్ యూనియన్ ఎండి. అజ్జు, రాచపల్లి సరోజన, బొరగాల రాజ్ కుమార్, కదారి నర్సయ్య, రాజ్ కుమార్, రామగిరి సులోచన, రెంటాల రాజేశ్వరి, ఆశ యూనియన్ తాదూరి లత, కాళేశ్వరం పుష్పలత, జంగ రమాదేవి, ఎడమల్ల సుజాత, ముషం విజయలక్ష్మి, హమాలి యూనియన్ అధ్యక్షులు కొంకట చంద్రయ్య, కనకం రాజు, రాచపల్లి శంకర్, రవి, మాట్ల చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# మాధవి నర్సింగ్ హోమ్ ని తనిఖీ చేసిన అధికారులు

**సూర్య, హుజురాబాద్**



భ్రూణ హత్యలు జరిగాయన్న ఆరోపణలు రావడంతో బుధవారం హుజురాబాద్ పట్టణంలోని మాధవి నర్సింగ్ హోమ్ ను వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. హుజురాబాద్ డిప్యూటీ డిఎం డీఎస్ఓ డాక్టర్ చందు నాయక్ ఆసుపత్రి ని సందర్శించి ఆసుపత్రి రికార్డులను పరిశీలించారు. ఆసుపత్రి లో పనిచేసే వైద్యుల వివరాలు, ఇతర సిబ్బంది వివరాలు, జరుగుతున్న ఆపరేషన్లు, ప్రసవాలు, ఇతర చికిత్సలో రిజిస్టర్ లను ఆయన పరిశీలించారు. ఆసుపత్రిలో ఉన్న ఆపరేషన్ థియేటర్, ల్యాబ్, ఇతర గదులను ఆయన పరిశీలించారు. ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ జడల శ్రీవిద్యను పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. తనిఖీ సమయంలో వీడియో రికార్డు చేసి దానిని ఉన్నతాధికారులకు పంపిస్తున్నట్లు ఆయన తెలిపారు.

**భ్రూణ హత్యలు జరిగినట్లు తేలితే కఠిన శిక్ష.....**

హుజురాబాద్ డివిజన్ లోని ఏ ప్రైవేట్ ఆసుపత్రిలో భ్రూణ హత్యలు జరిగినట్టు తేలితే దానికి సంబంధించిన ఆసుపత్రి యజమాని పై, డాక్టర్ పై, ప్రేరేపించిన వారిపై నూతన చట్టం బిఎన్ఎస్ ప్రకారం కఠిన శిక్షలు వుంటాయని, ఆసుపత్రిని సీజ్ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రజలు ఎవరైనా భ్రూణ హత్యలకు సంబంధించిన సమాచారం ఉంటే అధికారులకు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని ఆయన అన్నారు. ఈ తనిఖీల్లో వైద్య ఆరోగ్యశాఖ సూపరింటెంట్ సాజిద్, హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ పనుల నిలిపివేతకు ఫిర్యాదు

**సూర్య, హుజురాబాద్:**

హుజురాబాద్ పట్టణ శివారులోని కేసి క్యాంపులో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల్లో జరుగుతున్న పనులను నిలిపివేయాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు నేరెళ్ల మహేందర్ గౌడ్, బిజెపి నాయకులు బింగి కరుణాకర్ లు బుధవారం ఆర్డీఓ కు, ఏసీపీకి ఫిర్యాదు చేశారు. అనుమతులు లేకుండా ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేయడం సరికాదని, ధ్వంసం చేసి పనులను ఆపివేయడమే కాకుండా సంబంధించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాధులో కోరారు.

# సీఎం వ్యక్తిగత సలహా దారుకు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లేఖ

**- లేఖ తో వినతి పత్రం అందించిన సమగ్ర శిక్ష నాయకులు**

**సూర్య,రాయికల్**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వ్యక్తిగత సలహాధారైన వేం నరేందర్ రెడ్డి కి కరీంనగర్ పట్టభద్రుడు ఎమ్మెల్సీ టి జీవన్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర శిక్ష అభియాన్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ లేఖ రాశారు.ఇట్టి లేఖ తో పాటు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాన్ని తెలంగాణ సమగ్ర శిక్ష జాయింట్ యాక్షన్ కమిటీ జగిత్యాల జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి కుడుకల రవీందర్ హైదరాబాదులో సీఎం వ్యక్తిగత సలహాదారు వేం నరేందర్ రెడ్డి కి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర శిక్ష లో గత 15 సంవత్సరాల కాలంగా కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులందరికీ మినిమం పే స్కేల్ అమలు చేస్తూ,రెగ్యులరైజేషన్ చేయాలని వినతి పత్రం



సమర్పించడం జరిగిందని ఆయన తెలిపారు. సమగ్ర శిక్ష అభియాన్ లో కాంట్రాక్టు పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న జిల్లా,మండల,స్కూల్ కాంప్లెక్స్, పాఠశాల పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ కనీస వేతన విధానం అమలుకు, రెగ్యులరైజేషన్ చేసే విధంగా,విధి నిర్వహణలో మృతి చెందిన ఉద్యోగుల కుటుంబాలకు 10 లక్షలు రూపాయలు ఆర్థిక సహాయం అందించే డిమాండ్లతో పోరాటం చేస్తున్నమని,ఈ నేపథ్యంలో సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంతోపాటు వారి డిమాండ్లను నెరవేర్చేందుకు సాధ్యా సాధ్యాలను పరిశీలించి తగు చర్యలకు ఆదేశించగలరని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి రాసిన లెటర్ ను ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి కి అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సలహాదారు మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం దృష్టిలో ఉన్నాయని,వాటిని పరిష్కరించే దిశగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారి దృష్టికి తీసుకువెళ్లి,సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తామని తెలియజేయడం జరిగిందని ఆయన అన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ సమగ్ర శిక్ష అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ తరపున ముఖ్యమంత్రి కి లేఖ రాసినటువంటి పట్టభద్రుల ఎమ్మెల్సీ టీ. జీవన్ రెడ్డి కి, ముఖ్యమంత్రి సలహాదారు వెం నరేందర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఈనెల 12న తెలంగాణ బోనాల పండగ

**సూర్య జగిత్యాల**



మేదిని లలిత కళాక్షేత్రం ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కేంద్రంలో ఈ నెల 12న బోనాల పండుగ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని నాట్య సామ్రాట్ బొమ్మిడి నరేష్ కుమార్, నాట్యరత్న మేదిని భుజంగ రావు తెలిపారు. బుధవారం విద్యానగర్ సీతారామచంద్రస్వామి దేవాలయంలో బోనాల పండుగ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నరేష్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకునే విధంగా బోనాల పండుగ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. మేదిని లలిత కళాక్షేత్రం ఆధ్వర్యంలో గత పది సంవత్సరాలుగా ఎంతో మంది చిన్నారులకు నృత్య శిక్షణ ఇవ్వడం తో పాటు తమ వద్ద శిక్షణ పొందిన విద్యార్థులతో ప్రతి సంవత్సరం బోనాల పండుగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన ప్రముఖ నాట్యాచార్యులు, కళాకారులు, చిన్నారులచే వివిధ నృత్య కళారూపకాల ప్రదర్శన ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ధర్మపురి రోడ్డు లోని బిఎల్ఎన్ గార్డెన్లో ఈనెల 12న ఉదయం 9 గంటల నుండి రాత్రి వరకు కొనసాగుతుందని వివరించారు. బోనాల పండుగ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీతారామ దేవాలయ కమిటీ అధ్యక్షులు ఇనగంటి అశోక్ రావు, శివనార్తి చిరంజీవి,ఐల్నేని వెంకట్రావు, కమిటీ సభ్యులు మేదిని లలిత కళాక్షేత్రం సభ్యులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో వనభోజనాలు

**సూర్య మెట్‌పల్లి:-**

మున్నూరు కాపు దుబ్బావాడ సంఘం ఆధ్వర్యంలో వనభోజనాల కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు..పట్టణంలోని రేగుంట పోచమ్మ తల్లికి మొక్కులు చెల్లించి యాటను బలించి ఏడదంతా పిల్లాపాపలను కాపాడుతూ పాడి పంటలు పండేలా దీవించాలని అమ్మవారిని కోరుకున్నారు. అనంతరం వనభోచన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం దుబ్బావాడ అధ్యక్షుడు తోట ప్రసాద్, ఉపాధ్యక్షుడు జయపాల్, ఉసికెల లక్ష్మణ్, దొనికేల నవీన్, ఆగ సురేష్, సభ్యులు నునుగొండ చంద్రమోహన్, గందే వేణు గోపాల్, దొమ్మటి శంకర్, తోట శివ కుమార్, దోమకొండ రమేష్ మున్నారు కాపు సంఘ సభ్యులు పాల్గొన్నారు.





## ఘనంగా గంగమ్మ తల్లి బోనాలు

**- బోనమెత్తిన మున్సిపల్ ఛైర్పర్సన్**

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లా కేంద్రంలో బుధవారం గంగమ్మ తల్లి బోనాల కార్యక్రమాన్ని భక్తులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని 10 వ వార్డు నుంచి గంగపుత్ర సంఘం మహిళల ఆధ్వర్యంలో ఇంటికో బోనం నెత్తిన ఎత్తుకుని ఊరేగింపు నిర్వహించగా, జగిత్యాల మున్సిపల్ ఛైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ బోనాల జాతర కార్యక్రమంలో పాల్గొని బోనం ఎత్తుకున్నారు. అనంతరం గంగమ్మ తల్లికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గంగపుత్రుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి అండగా నిలిచిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సిరికొండ భారతి, మహిళలు, గంగపుత్ర సంఘం కార్యవర్గ సభ్యులు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## అద్దె బస్సుల డ్రైవర్లకు ఆర్టిసిలో ప్రాధాన్యత ఇవ్వాలి

**సూర్య, కోరుట్ల టౌన్**



ఆర్టీసీ అద్దె బస్సుల డ్రైవర్లకు ఆర్టిసిలో రాష్ట్ర ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరుట్ల ఆర్టీసీ ప్రైవేట్ డ్రైవర్ల యూనియన్ నాయకులు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్టీసీ ఎం.డి సజ్జనార్,సంబంధిత అధికారులు ఆర్టీసీలో ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చేసిన సందర్భంగా ఆర్టీసీలో మేము ప్రైవేట్ బస్సు డ్రైవర్లుగా దాదాపుగా 10 నుంచి 15 సంవత్సరాల నుండి ఆర్టీసీని నమ్ముకొని ప్రైవేటు ఆర్టీసీ బస్సుల పైన విధులు నిర్వహిస్తున్నామని, ఎప్పటికైనా మమ్మల్ని ఆర్టీసీలో విలీనం చేస్తారని, నమ్మకం కొద్ది ఇప్పటివరకు పని చేసుకుంటూ వచ్చామన్నారు. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం జాబ్ నోటిఫికేషన్ ఇచ్చినందుకు సంతోషమే కానీ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసారు. మా సేవలు చాలా ఉన్నాయని మాకు వచ్చే జీతం ఒక్కటే ప్రైవేట్ ఓనర్ల ద్వారా వస్తుంది కానీ మా జీవితం మొత్తం ఆర్టీసీతోనే ముడిపడి ఉందన్నారు. ఇన్ని సంవత్సరాల నుండి చేస్తున్న కృషిని దృష్టి సారించి మాకు ఇప్పుడు ఇచ్చే ఉద్యోగాలలో మొదటి ప్రాధాన్యత కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ ఎం,డి సజ్జనార్ సంబంధిత అధికారులను కోరుట్ల ఆర్టీసీ ప్రైవేట్ డ్రైవర్ల యూనియన్ తరపున విజ్ఞప్తి చేసారు.

## మొక్కలు నాటిన జువ్వాడి

**సూర్య -కోరుట్ల**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా కోరుట్ల పట్టణంలోని 23వ వార్డులో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు బుధవారం మున్సిపల్ కౌన్సిలర్లతో కలిసి మొక్కలు నాటారు .ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటడమే కాదు వాటి సంరక్షించే బాధ్యత కూడా తీసుకోవాలని అలాంటప్పుడే మొక్కలు పెరిగి వృక్షాలు అవుతాయని ప్రకృతి సమతుల్యత ఏర్పడుతుందని సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని అన్నారు .ఈ కార్యక్రమంలో పుప్పాల ప్రభాకర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, మున్సిపల్ కౌన్సిలర్లు ఎంబేరి నాగభూషణం, సంఘ లింగం, గుండోజి శ్రీనివాస్ ,ఆడెపు మధు, మోర్తడ్ లక్ష్మీనారాయణ, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి రాజోజి సదానంద చారి, పట్టణ కాంగ్రెస్ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మచ్చ కవిత, ఏం బేరి సత్యనారాయణ, చింత రూప,లత ,అశోక్, ముజ్ బిత్, తెడ్డు విజయ్, బొల్లె నర్సయ్య, మునిసిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన చట్టాలపై అవగాహన కల్పించినఎస్సై కిరణ్ కుమార్

**సూర్య కోరుట్ల రూరల్**



కోరుట్ల మండలం మాదాపూర్ గ్రామంలో నూతన చట్టాల గురించి ప్రజలకు బుధవారం ఎస్సై కిరణ్ కుమార్ అవగాహనా కల్పించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ కొత్త చట్టాల ఏర్పాటు లో భాగంగా సైబర్ క్రైమ్ , గ్రామంలో ని సీసీ కెమెరాలు, గంజాయి , రోడ్డు సేఫ్టీ, షీ టీం, డయల్ 100 ల వంటి పలు అంశాల పై ప్రజలలో అవగాహన పెంపొందించడానికి ఈ లాంటి కార్యక్రమాలు చేపపడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమం కోరుట్ల ఎస్సై కిరణ్ కుమార్ గ్రామస్తులు పాలుగోన్నారు.

## పురాతన ఆనకట్టను పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**సూర్య కోరట్ల రూరల్**



కోరుట్ల మండలంలోని కల్లూర్ గ్రామంలో పురాతణమైన ఆనకట్టను బుధవారం అధికారులతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆనకట్టకు వాటి యొక్క సంబంధిత నిర్మాణలకు అవసరమయ్యే ఖర్చును అంచనా వేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డి.ఈ తిరుమలకుమార్ ,ఏ.ఈ సిరాజ్, గ్రామ తాజా మాజీ సర్పంచ్ అంజయ్య లతో బీఆర్ఎస్ నాయకులు తదితరులున్నారు..



## వినాయక మున్నూరు కాపు సంఘం అధ్యక్షునిగా నరేష్

**సూర్య, కోరుట్ల టౌన్**

పట్టణంలోని మల్లెల పోచమ్మ దేవాలయం ఆవరణలో వినాయక మున్నూరు కాపు సంఘం సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించుకొని, నూతన అధ్యక్షునిగా మార్గం నరేశ్ కుమార్, ప్రధాన కార్యాదర్శిగా వోలేపు రాజేష్, ఉపాధ్యక్షులుగా కంది రాజేందర్, కోశాది కారిగా భగవాన్ మార్గం, కార్యదర్శి గా ముత్యాల ప్రవీణ్ లను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘ పటిష్టతకు విద్యా, వైద్యంలో, ఆర్థికంగా వెనుకబడిన వారికి సహకారంగా ఉంటామని నూతనంగా ఎన్నికైన వారు పేర్కొన్నారు.

## బోనాల పండుగ పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య జగిత్యాల**



మేరు సేవా సంఘం ఆధ్వర్యంలో ఆషాఢ మాసం పోచమ్మ బోనాల పండుగ పోస్టర్ ను జగిత్యాల బల్దియా చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ బధవారం జగిత్యాలలోని చైర్పర్సన్ నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేరు సేవా సంఘం కార్యవర్గ సభ్యులు ఆషాఢ మాస పోచమ్మ బోనాల కార్యక్రమంకు ఆహ్వానించారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేద్దాం...

**-బీ.ఆర్.ఎస్ మంథని నియోజకవర్గం ఇంచార్జి పుట్ట మధు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తూ.. వాటి పరిష్కారం కోసం బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని మంథని నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి, మంథని మాజీ ఎమ్మెల్యే, మాజీ పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధు పిలుపునిచ్చారు. పెద్దపల్లి మండలంలోని దేవునిపల్లెలో బీ.ఆర్.ఎస్. నాయకులు, కార్యకర్తల ప్రత్యేక సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మంథని నియోజకవర్గం లోని ప్రతి మండలంలో, ప్రతి గ్రామంలో బీ.ఆర్.ఎస్ పార్టీ శ్రేణులు ప్రజలు ఈ ప్రభుత్వం హయాంలో ఎలాంటి సమస్యలు, ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే వివరాలు ప్రత్యేక్షంగా తెలుసుకుంటూ వాటిని పరిష్కరించే విధంగా కార్యాచరణ ప్రకారంగా ముందుకు సాగాలని సూచించారు. అధికారం ఎవ్వరికి శాశ్వతం కాదని గుర్తెరగాలన్నారు. ప్రజా




సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా బీ.ఆర్.ఎస్ పార్టీ ప్రభుత్వంలో ఉన్న పదేండ్ల పాటు నిర్విరామంగా కృషి చేసిందన్నారు. అధికారం మార్పిడితో కొందరు నాయకులు పార్టీని వీడి అధికార పార్టీకి చేరారని ఎలాంటి ఆందోళన చెందాల్సిన పరిస్థితి లేదన్నారు. ప్రజలు కాంగ్రెస్ నాయకుల మాయ మాటలకు మభ్యపడినారన్నారు. త్వరలోనే వాస్తవం ఏమిటో ప్రజలే తెలుసుకుంటారన్నారు. బీ.ఆర్.ఎస్ ప్రభుత్వం హయాంలో ఇచ్చిన, ఇయ్యని హామీలు అమలు చేసిందన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేస్తుందా.. ప్రజలే తమ గుండె మీద చెయ్యి వేసుకుని ఆలోచించాలని కోరారు. తెలంగాణ సాధనే లక్ష్యాంగా ఏర్పాటైన నాటి టీ. ఆర్. ఎస్ (నేటి బిఆర్ఎస్ ) తెలంగాణ ప్రజల ప్రయోజనం కోసం పోరాడుతుందన్నారు. ఆంధ్రా పార్టీలు కానీ జాతీయ పార్టీలు కానీ మన తెలంగాణ ప్రజల ప్రయోజనం కోసం ఏనాడు కృషి చేసిన దాఖలాలు లేవన్నారు. రామేశ్వరం పోయిన శనేశ్వరం తప్పలేదు అన్న సామెత చందంగా... ఇంకా ఆంధ్రా మూలాలతో ములాఖత్ అవుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని ఆంధ్ర ఆధిపత్యంలో కొనసాగించే కుట్ర కొనసాగు తుందన్నారు. ఏది ఏమైనా రాబోయే కాలంలో తెలంగాణ రాష్ట్రంలో బీ.ఆర్.ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయం.. తథ్యం అని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కమాన్పూర్ బీఆర్ఎస్ మండల నాయకులు, నాయకురాలు, గ్రామ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

## కబ్జా గుర్రైన ప్రభుత్వ భూమిని పార్క్ కి కేటాయింపు

**- ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపిన యువజన కాంగ్రెస్ నాయకులు**

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలం లోని సబ్బితం గ్రామంలోనిసర్వే నెంబర్ 31, 32, 3Z లో గల 6 ఎకరాల ప్రభుత్వ భూమి ని గత ప్రభుత్వం లో అన్యాక్రాంతం జరిగింది. దీని పై గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు కందుల అశోక్ పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే స్థానిక శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు స్పందించి కబ్జా కి గురైన భూమిని పరిశీలన చేసి సంబంధిత రెవెన్యూ అధికారులను వాస్తవ విషయాలు తెల్సుకొని ప్రభుత్వ భూమి అని నిర్ధారణ చేసిన అనంతరం దాన్ని గౌరీ గుండాల జలపాతం వద్ద పార్క్ కి కేటాయించాలని సూచించారు. దీనితో హర్షం వ్యక్తం చేసిన కందుల అశోక్ ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తాసిల్దార్ కు వినతి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



డిమాండ్స్ డే సందర్భంగా బుధవారం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తాహసిల్దార్ జాహేద్ పాషా కు బుధవారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంద రాజేందర్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంద రాజేందర్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలన్నారు. కార్మికులకు కనీస వేతనం 26 వేలు చేయాలన్నారు. బొగ్గు బ్లాకులను వేలం వేయడాన్ని రద్దు చేసి అవుట్ సోర్స్ కాంట్రాక్టు ఉద్యోగులకు కనీస వేతనం ఇస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలని 24 డిమాండ్లతో తాసిల్దార్ కు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రాగమల్ల సురేష్, గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## ముగిసిన ఎన్టీపీసీ సదరన్ రీజియన్ స్పోర్ట్స్ మీట్

**సూర్య-గోదావరిఖని:**

రామగుండం ఎన్టీపీసీ లో నాలుగు రోజులుగా జరుగుతున్న సదరన్ రీజియన్ స్పోర్ట్స్ మీట్ బుధవారం ముగిసింది. ముగింపు సందర్భంగా నిర్వహించిన వన్ మహోత్సవ్, మాస్ ట్రీ ప్లాంటేషన్, ధన్వంతరి ఆయుష్ వాటిక ప్రారంభోత్సవ కార్యక్రమాలను అధికారులు అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ఎన్టీపీసీ సదరన్ రీజియన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రేమ్ ప్రకాష్, రామగుండం ప్రాజెక్ట్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజన్ పాండు ముఖ్య అతిథులుగా హాజరు కాగా సౌత్ రీజియన్ ముఖ్య అధికారి ఎస్ఎన్.పాణిగ్రాహి తో పాటు పలువురు జిఎంలు పాల్గొన్నారు. హెచ్ఆర్ విభాగం అధికారిణి ప్రజ్ఞాన్ ప్రియదర్శిని నేతృత్వంలోని రామగుండం మహిళా బ్యాడ్మింటన్ జట్టు విజయం సాధించి ట్రోఫీని కైవసం చేసుకుంది. అలాగే సింహాద్రి మేల్ క్రికెట్ టీమ్ తమ మ్యాచ్ లో రామగుండంపై విజయం సాధించింది. ఈ సందర్భంగా రీజియన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రేమ్ ప్రకాష్ మాట్లాడుతూ సదరన్ రీజియన్ స్పోర్ట్స్ మీట్ ను రామగుండం ఎన్టీపీసీ అధికారులు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేయడంతో పాటు క్రీడాకారులకు ఎక్కడ కూడా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. రోజువారీ జీవితంలో క్రీడలు ఎంతగానో దోహదపడతాయని, శరీరానికి కాకుండా మానసిక దృత్వానికి క్రీడలు ఉపయోగపడతాయని విషయాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని సూచించారు. శారీరక కార్యకలాపాలను చేర్చడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. కేదార్ రంజన్ పాండు మాట్లాడుతూ నిజమైన క్రీడాస్ఫూర్తితో పోటీపడిన క్రీడాకారులందరూ విజేతలని వ్యాఖ్యానించారు. ఏ జట్టు గెలుస్తుందనేది ముఖ్యం కాదని ఎందుకంటే చివరికి ఇది మొత్తం ఎన్టీపీసీ విజయమేనని పాణిగ్రాహి అన్నారు. అనంతరం గెలుపొందిన జట్లకు అతిథులు బహుమతులు అందజేశారు. మహిళా బ్యాడ్మింటన్ టోర్నమెంట్ లో రామగుండం, తెలంగాణ జట్టు మొదటి స్థానంలో ఉండగా, రెండవ స్థానంలో సింహాద్రి, మూడవ స్థానంలో ఎన్టీఈసిఎల్-వల్లూరు జట్టు నిలిచింది. అలాగే పురుషుల క్రికెట్ టోర్నమెంట్ లో మొదటి స్థానాన్ని సింహాద్రి ప్రాజెక్ట్ క్రీడాకారులు కైవసం చేసుకోగా, రెండో స్థానంలో రామగుండం, తెలంగాణ, మూడో స్థానంలో సదరన్ రీజియన్ హెడ్ క్వార్టర్స్ వారు నిలిచారు. నాలుగు రోజుల పాటు జరిగిన ఈ టోర్నమెంట్ లో ఎన్టీపీసీ కి చెందిన ఐదు ప్రాజెక్టుల క్రీడాకారులు, దక్షిణ ప్రాంతం నుండి వందమందికి పైగా పాల్గొన్నారు.




## సింగరేణి నర్సరీ బాగుంది

**-కితాబు ఇచ్చిన అడిషనల్ కలెక్టర్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి నర్సరీ బాగుందని పెద్దపల్లి జిల్లా స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ జె.అరుణ శ్రీ కితాబు ఇచ్చారు. సెంటినరీ కాలనీలోని ఆర్జీ-3 సింగరేణి నర్సరీని బుధవారం ఆమె ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకర్ రావు తో కలిసి పరిశీలించారు. సింగరేణి నర్సరీలో భారీ మొత్తంలో వివిధ రకాల పండ్ల పూల ఇతర మొక్కలను పెంచడానికి ఆమె పరిశీలించారు. ఈ నర్సరీలో సుమారు 3 లక్షల మొక్కలు పెంచుతున్నామని సింగరేణి ఆర్జీ-3 ఫారెస్ట్ డీజీఎం బానోత్ కర్ణ నాయక్ తెలిపారు. ముఖ్యంగా వేప,రావి,మర్రి,జువ్వి,మేడి, ఉసిరి, మారడా, వెదురు నార వేప, జిట్రేగి,నీరుద్ద, మద్ది,మామిడి,సపోటా, సీతాఫల, మునుగ,గన్నేరు,జెట్రోఫ వంటి మొక్కలు పెంచుతున్నామని ఆయన తెలిపారు. ముఖ్యంగా ఈ ప్రాంతంలో ప్రభుత్వం నిర్వహించే వన మహోత్సవ కార్యక్రమంకు సింగరేణి యాజమాన్యం సహకరించి, ఈ ప్రాంత గ్రామాలకు మొక్కలు అందించాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా నర్సరీలో పెంచుతున్నటువంటి వివిధ జాతుల మొక్కల గురించి, ఏరియాలో వివిధ కార్యక్రమాల్లో భాగంగా నాటిన మొక్కల గురించి తెలియజేసి, ఈ సంవత్సరంలో సుమారుగా 1,75,000 మొక్కలను నాటనున్నామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా సింగరేణి సంస్థ నిర్వహిస్తున్నవంటి వివిధ కార్యక్రమాలను వారికి తెలియజేశారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉధృతంగా చేప డుతున్న మొక్కలు నాటే కార్యక్రమం ఇతరులకు ఆదర్శంగా ఉందని, అదే ఒరవడిని కొనసాగించి జిల్లాకు కేటాయించిన లక్ష్యంతో పాటు సింగరేణి లక్ష్యా న్ని పూర్తి చేయాలని కోరారు. ఈ సందర్భంగా నర్సరీలో ఆమె మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో రామగిరి ఎంపీడీవో బి.శైలజ రాణి, ఎంపీఓ మో తే సమ్మిరెడ్డి, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ఎండీ అమీరుద్దీన్, బీట్ ఆఫీసర్ ఏ. మా ధురి, పంచాయతీ సెక్రటరీలు పెండ్లి రమ్య, పూరెల్లి ఆకాష్ పాల్గొన్నారు.

## అంగన్వాడీ ఆయాకు గణ సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం బుధవారం పేట అంగన్వాడీ-1 ఆయా కొంతం లక్ష్మిని బుధవారం ప్రజాప్రతినిధులు గ్రామస్తులు ఘనంగా సన్మానించారు గత 22 సంవత్సరాలుగా అంగన్వాడీ లో ఆయా గా విధులు నిర్వహిస్తూ పిల్లలకు సేవనందించిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్య,మాజీ సర్పంచులు బుద్ధర్తి బుచ్చయ్య, సంకేశి రవీందర్,దేవునూరి రజిత,అంగన్ వాడి టీచర్ లు బి.శ్రీదేవి,బి.జ్యోతి, ఏఎన్ఎం మాధవి,ఆశా వర్కర్ కే. భారతి,సీ.ఏ పెండ్రు మనమ్మ పాల్గొన్నారు.



## రజకుల ఆరాధ్య దైవం మడేలేశ్వర స్వామి

**-బోనాల ఉత్సవాలకు హాజరైన జిల్లా రజక సంఘం అధ్యక్షుడు పెండ్యాల మహేష్**

**సూర్య, సెంటినరీ కాలనీ**

రజకుల ఆరాధ్య దైవం మడేలేశ్వర స్వామి సీతాల దేవి అని పెద్దపల్లి జిల్లా రజక సంఘం అధ్యక్షుడు పెండ్యాల మహేష్ అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని సెంటినరీ కాలనీలో రజకులు పున్నం సమ్మయ్య, బండి మొండయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ బోనాల ఉత్సవాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన మహేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, రజకుల దైవం ఈశ్వర అంశ అయిన మడేలేశ్వర స్వామి కి ప్రతి సంవత్సరం ఆషాడ మాసంలో ఉత్సవాలు నిర్వహించి వన భోజనాలు నిర్వహించడం ఆనవాయితీ అని అన్నారు. అలాగే 11వ శతాబ్దం భక్తి ఉద్యమాల సమయంలో కఠోరమైన తపస్సు చేసి ఆ మహా శివుని ఆశీస్సులు పొంది శివుని భక్తులలో ప్రథమ భక్తుడిగా పేరుగాంచిన గొప్ప వ్యక్తి మడేలేశ్వర స్వామి రజక జాతి కి సంబంధించిన శివ భక్తుడిగా రజక జాతి మడేలేశ్వర స్వామిగా.. దేశవ్యాప్తంగా పూజలు అందుకుంటున్న స్వామి వారు మడేలేశ్వర స్వామి అని ఆ మడేలేశ్వర స్వామి యొక్క ఆశీస్సులు ప్రతి ఒక్క రజకుడి పైన ఉండాలని రాబోయే రోజుల్లో మడేలేశ్వర స్వామి ఆశీస్సులతో ఉన్నతమైన స్థానాల్లో ప్రతి ఒక్క రజక బిడ్డ ఉండే విధంగా కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగెల్లి సాంబయ్య, జిల్లా ఉపాధ్యక్షులు మదాసీ శ్రీనివాస్ , జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రాయమల్లు,పెద్దపల్లి జిల్లా రజక విద్యార్థి విభాగం అధ్యక్షులు బండి రంజిత్ కుమార్, మండల అధ్యక్షులు దర్మల రాజయ్య, సెంటినరీ కాలనీ పట్టణ ప్రధాన కార్యదర్శి బండి మొండయ్య, దురిశెట్టి రవి,చెలికట్ల మల్లేష్, కొదురుపాక భీమయ్య,ఉల్లంగుల రాజయ్య, కుదురుపాక సాయి, కొల్లూరి రాములు, కొడిపాక ఐలయ్య, జంగపల్లి శ్రీనివాస్, బిస్కెట్ రాజు, అలువాల రాజు, పెనుగొండ శంకర్, మైలారం చంద్రయ్య, కొత్తపల్లి సంపత్, పున్నం మని, పెనుగొండ రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాలలో ఉపాధ్యాయులను నియమించాలని విద్యార్థుల తల్లిదండ్రుల ఆందోళన

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్లలోని రాజీవ్ నగర్ మండల ప్రజా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయులను నియమించాలని స్థానిక కౌన్సిలర్ ఒగ్గు ఉమా రాజేశం,విద్యార్థుల తల్లిదండ్రులు జిల్లా విద్యాశాఖాధికారిని కోరారు. స్థానిక రాజీవ్ నగర్ జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలకు ఉపాధ్యాయులను నియమించాలని కోరుతూ విద్యార్థుల తల్లిదండ్రులు ర్యాలీగా వెళ్లి జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం డీఈఓ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ఒగ్గు ఉమా రాజేశం మాట్లాడుతూ పాఠశాలలో 324 మంది విద్యార్థులు ఉండగా అందులో ప్రాథమిక పాఠశాలలో 122 మంది,ఉన్నత పాఠశాలలో 202 మంది



విద్యార్థులు ఉన్నారని,10 తరగతులు నడుస్తుండగా ఐదుగురు మాత్రమే ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు ఉన్నారని తెలిపారు.గత రెండు సంవత్సరాలుగా జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఉపాధ్యాయులను నియమించాలని అనేకసార్లు విద్యాశాఖ అధికారులకు వినతి పత్రం అందించడం జరిగిందని,ప్రజా ప్రతినిధులకు సైతం వినతి పత్రాలు సమర్పించినా ఎలాంటి స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు.పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఇప్పటికైనా డీఈవో ఉపాధ్యాయులను నియమించాలన్నారు.డీఈవో రమేష్ స్పందిస్తూ గత వారం రోజులుగా ఎస్జిటిల బదిలీలు జిల్లావ్యాప్తంగా జరిగాయని ఉపాధ్యాయుల అవసరం ఉన్న స్కూళ్లలోకి పంపించడానికి సన్నాహాలు చేస్తున్నామని వారం రోజుల్లోగా ఉపాధ్యాయుల కొరత లేకుండా చూస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఒగ్గు రాజేశం, మామిడాల మహేష్,కోట మల్లేశం,యేన్నం రవి, కాసారపు సాగర్,లగిశెట్టి ప్రసాద్,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా కేకే మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**సూర్య రాజన్న సిరిసిల్ల**



కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు సిరిసిల్ల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. కేకే మహేందర్ రెడ్డి జన్మదిన సందర్భంగా పట్టణంలోని శివ నగర్ లో ఉన్న రావుస్ హైస్కూల్లో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు అడ్డగట్ల శంకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు నోటుబుక్కులు,పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అడ్డగట్ల శంకర్ మాట్లాడుతూ పదవిలో లేకున్నా కేకే మహేందర్ రెడ్డి సిరిసిల్ల నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడుతున్నారని కొనియాడారు. నిడారంపరుడు,అందరితో కలిసి పోయే మహేందర్ రెడ్డి మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైద్య శివప్రసాద్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కేకే మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు..

**- హమీద్ యువసేన ఆధ్వర్యంలో 22 మంది యువకులు రక్తదానం..**

**సూర్య గంభీరావుపేట**



సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి 61వ జన్మదిన వేడుకలు గంభీరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ స్తూపం వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హమీద్ ఆధ్వర్యంలో నాయకులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. వారు మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుంచి సిరిసిల్ల నియోజకవర్గ ప్రజలే తన ఊపిరిగా జీవిస్తూ వారి అభివృద్ధి కోసం అనేక పోరాటాలు చేస్తూ గెలుపోటములతో సంబంధం లేకుండా ప్రజలకు అండదండగా ఉంటూ ప్రజల సేవలో నిరంతరం ఉంటూన్నా కేకే మహేందర్ రెడ్డి ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. మంచి పదవిలో ఉంటూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవ చేయాలని ఆకాంక్షించారు. అనంతరం సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు.హమీద్ యువసేన ఆధ్వర్యంలో హమీద్ తో పాటు 22 మంది యువకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నేత పర్శ హన్మాండ్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి పట్టణ అధ్యక్షుడు పాపగారి రాజు గౌడ్ నాయకులు రామచంద్రారెడ్డి ఒరగంటి నర్సింలు జంగం రాజు ఎడబోయిన ప్రభాకర్ మల్యాల రాజ్వీర్ రాజనర్సింహారెడ్డి అక్క పెల్లి బాలయ్య గుడి కాడి బాలయ్య అజ్మీరా భాస్కర్ నాయక్ గుడికాడి కుమార్ ఆర్ లచ్చయ్య మిద్దె సత్యనారాయణ బిచ్చుల సతీష్ రెడ్డి మహమ్మద్ అన్వర్ దోశల వంశీ సందీప్ బాలకృష్ణ రాజలింగం నవీన్ గంగి స్వామి మహమ్మద్ యాదుల్లా తిరుపతి తో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేకే మహేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్ ఆధ్వర్యంలో సిరిసిల్ల గాంధీచౌక్ వద్ద కేకే మహేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు.పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేస్తూ సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేకే మహేందర్ రెడ్డి ప్రజల కష్ట నష్టాలు తెలిసిన వ్యక్తి అని,తెలంగాణ కోసం అహర్నిశలు శ్రమించి రైతన్నల,నేతన్నల పక్షాన ఉంటూ వారి సంక్షేమాభివృద్ధి కోసం కృషి చేస్తున్న వ్యక్తి కేకే మహేందర్ రెడ్డి అని పలువురు పట్టణ కాంగ్రెస్ నాయకులు అన్నారు.ఈ కార్యక్రమంలో గడ్డం నరసయ్య,ఎల్లె లక్ష్మీనారాయణ,ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర్య దేవరాజు,మ్యాన ప్రసాద్, కాముని వనిత,వెలుముల స్వరూప,వైద్య శివ ప్రసాద్, కల్లూరి చందన తదితరులు పాల్గొన్నారు.

# పాత ఇనుప సామాను కొనుగోలు దారులు దొంగ సొత్తు కొనవద్దు

**- సిఐ మొగిలి**

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్ లో తంగళ్ళపల్లి మండల పరిధిలోని పాత ఇనుప సామాన్లు కొనే షాప్ యజమానులు, ఊరూరా తిరిగి కొనే వర్తకు లకు సిరిసిల్ల రూరల్ సీఐ మొగిలి, తంగళ్ళపల్లి ఎస్సై డి.సుధాకర్ ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఇట్టి సమావేశంలో పాత ఇనుప సామాను వర్తకులను ఉద్దేశించి సీఐ మొగిలి మాట్లాడుతూ దొంగ సొత్తుని కలిగి ఉండే వారు అమ్మకానికి వస్తే కొనకూడదని,దొంగ సొత్తు ని అమ్మడానికి వచ్చిన వారి వివరాలు పోలీసులకు చేరవేయాలని,షాపులో కొనే ప్రతి వస్తువుకు రిజిస్టర్ మైంటైన్ చేయాలని ఆయన అన్నారు.ఎవరైనా నిబంధనలు అతిక్రమించినట్లైతే చట్టరీత్య చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు .

# ఘనంగా కేకే మహేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**సూర్య తంగళ్లపల్లి**

తంగళ్ళపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు.కేకే పుట్టినరోజు సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు రక్తదాన శిబిరం,ప్రభుత్వ వయోవృద్ధుల కేంద్రంలో అన్నదాన కార్యక్రమాలు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టారు.అనంతరం మండేపల్లి చౌరస్తాలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాల్గం ప్రవీణ్ మాట్లాడుతూ ప్రియతమ నేత తెలంగాణ ఉద్యమకారుడు కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పాల్గొన్న నాయకులకు, కార్యకర్తలకు అలాగే మండేపల్లిలోని ప్రభుత్వ వయోవృద్ధుల కేంద్రంలో సత్తు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి లింగాల భూపతి,మాజీ ఎంపీటీసీ బైర్నేని రాము,జూపల్లి రాజేశ్వర్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లింగం రాణి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బైరి రమేష్,కాంగ్రెస్ పార్టీ జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ గడ్డం మధుకర్ (చోటు), జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మునిగల రాజు, యువజన కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గ అధ్యక్షుడు చుక్క రాజశేఖర్, కట్కం రాజశేఖర్,మాచ శ్రీనివాస్, తంగళ్ళపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు నేరెళ్ల నరసింగం గౌడ్, ఎగుర్ల ప్రశాంత్,కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పోలీసుల బకాయిలను ప్రభుత్వం విడుదల చేయాలి

**- ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి**

**సూర్య, హుజురాబాద్**

జిల్లాలోని పోలీస్ శాఖ ఉద్యోగులకు రావలసిన బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ జిల్లాలో పనిచేస్తున్న పోలీసులకు రావలసిన ఏరియాస్, టీఏ, డీఏ, లతో పాటు పిఆర్సీ లను వెంటనే మంజూరు చేయాలని అన్నారు. ఇతర జిల్లాలో పనిచేసే పోలీసులకు ప్రభుత్వం మంజూరు చేసింది కానీ కరీంనగర్ జిల్లాకు మాత్రం నిధులు విడుదల చేయలేదని అన్నారు. దీనివల్ల జిల్లాలో పనిచేస్తున్న 800 మంది పోలీసులకు డబ్బులు అందలేదని అన్నారు. పోలీసు కుటుంబాల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వెంటనే ప్రభుత్వం స్పందించి వారికి నిధులు మంజూరు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ స్పందించి పోలీసులకు బకాయిలు అందేలా చూడాలని డిమాండ్ చేశారు.

# గ్రూప్-1 మెయిన్స్ కు ఉచిత శిక్షణ దరఖాస్తులకు ఆహ్వానం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

గ్రూప్-1 మెయిన్స్ కు ఎంపికైన అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు కరీంనగర్ బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ రవి కుమార్ బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి కరీంనగర్, పెద్దపల్లి , జగిత్యాల జిల్లాలకు చెందినఔత్సాహికులు నేటి నుంచి తమ దరఖాస్తులను వెబ్ సైట్ www.tgbcstudycircle.cgg.gov.in లో ఈ నెల 19వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. 75రోజులపాటు నిర్వహించే శిక్షణ ఈ నెల22నమొదలవుతుందని,అభ్యర్థుల తల్లిదండ్రుల వార్షికాదాయం రూ.5 లక్ష లోపు ఉండాలి.ఎంపికైన వారికి శిక్షణకాలంలో నెలకు రూ.5000 ఉపకార వేతనంఅందజేస్తారు.ఈ ఉచిత శిక్షణ హైదరాబాద్ సైదాబాద్ లోని టీజీ బీసీ స్టడీ సర్కిల్ (రోడ్ నం:8, లక్ష్మీనగర్), ఖమ్మంలోని టీజీ బీసీ స్టడీసర్కిల్ లలో అందజేస్తారు. మరింత సమాచారంకోసం 040-24071178 నంబర్ ను సంప్రదించాలని సూచించారు.

# అడిషనల్ గవర్నమెంట్ ప్లీడర్ కు సన్మానం

**సూర్య మెట్‌పల్లి:-**

అడిషనల్ గవర్నమెంట్ ప్లీడర్ గా నియమితులైన అబ్దుల్ హాఫీజ్ ను పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఎర్రోళ్ల హనుమండ్లు యాదవ్, ఎలక్ట్రికల్ మోటార్ వైండింగ్ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ సాజిద్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ అధ్యక్షుడు అక్తర్ జానీ, రాజీయోద్దీన్, గోపానేని తిరుపతి, ఎండీ ఫసి తదితరులు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు

**- పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి. - ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు**

**- వైద్యుల సూచనల పాటించాలి. - పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు**

**సూర్య-పెద్దపల్లి రూరల్**

సీజనల్ వ్యాధులు నియంత్రణకు తగిన చర్యలు తీసుకుంటున్నామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తెలిపారు. పెద్దపల్లి మండలం గౌరెడ్డిపేట గ్రామస్థులు గ్రామాల్లో జ్వరాలు ప్రబాలుతున్నాయని మంగళవారం ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా స్పందించి వైద్య, పీఆర్ అధికారులతో కలిసి బుధవారం గ్రామాన్ని సందర్శించారు. ప్రజలకు విష జ్వరాలు రావడానికి గల కారణాలను అడిగి తెలుసుకుని వైద్యలతో మాట్లాడి నియంత్రణకు తగిన చర్యలు వెంటనే తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాల్లో వార్డుల్లో పర్యటించి జ్వరపీడితులను పరామర్శించి ధైర్యం చెప్పారు. పరిసరాలను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తద్వారా రోగాలు దూరమవుతాయని తెలిపారు.



ప్రజలు డాక్టర్ల సూచనలు పాటించాలని, ఇంటి పరిసరాలలో వృధా, వర్షం నీరు నిలువ ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని అవగాహన కల్పించారు. పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధుల నియంత్రణలో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. పంచాయితీ అధికారులు పారిశుధ్యం, తాగునీటి క్లోరినేషన్ పై దృష్టిసారించాలని ఆదేశించారు. వ్యాధులు సోకినట్లు అనుమానితులుంటే వెంటనే ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులను సంప్రదించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. డాక్టర్లు, వైద్య సిబ్బంది ప్రజలకు ఎల్లపుడూ అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే విజయరమణ రావు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, ఎంపిడిఓ శ్రీనివాస్, ఎంపిఓ సుదర్శన్, నూగిల్ల మల్లయ్య, సందనవేన రాజేందర్, మాజీ జడ్పీటిసి బండారి రాంమూర్తి, బూతగడ్డ సంపత్, కట్కూరి సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కొమ్ము శ్రీనివాస్, నాయకులు కొమ్ము అభిలాష్, దొడ్డుపల్లి జగదీష్, కరుణాకర్, పోసాని మల్లేష్, సాగర్, శరత్ గజ్జెల కనకయ్య, మాజీ వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైద్య అధికారులు, అశా వర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సీపీఎస్ విధానం రద్దు చేసి ఓపిఎస్ విధానం అమలు చేయాలి

**- ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

**సూర్య జగిత్యాల**

సీపీఎస్ విధానం రద్దు చేసి ఓపిఎస్ విధానం అమలు చేయాలని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బుధవారం నాడు ఒక లేఖ రాశారు. రెండు దశాబ్దాలుగా ఉద్యమిస్తున్న ప్రభుత్వ ఉద్యోగుల డిమాండ్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్ విధానం స్థానే ఓపిఎస్ విధానం అమలు చేసేందుకు కమిటీ ఏర్పాటు చేసి, చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాసిన లేఖలో తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు ఉద్యోగ విరమణ అనంతరం విశ్రాంత జీవితంలో ఆర్థిక ఇబ్బందులతో సతమతంకాకుండ ఉద్యోగుల సేవలకు ప్రతిఫలంగా, సామాజిక భద్రత కల్పించేందుకు పింఛను ఇవ్వాల్సిన సామాజిక బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఉమ్మడి రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్ లో 2004లో ఓల్డ్ ఫించన్ స్కీమ్ స్థానంలో కంట్రిబ్యూటరీ పింఛన్ స్కిం విధానాన్ని తెరపైకి తీసుకువచ్చినప్పటి నుండి తెలంగాణ ప్రాంత ఉద్యోగులు ఓల్డ్ ఫించన్ స్కిం విదానాన్నే కొనసాగించాలని రెండు దశాబ్దాలుగా ఉద్యమిస్తున్నరన్నారు.



2004 సెప్టెంబర్ 1 తర్వాత ఉద్యోగాల్లో చేరిన వారిని సీపీఎస్ విధానం పరిధిలోకి తీసుకువచ్చేలా జి ఓ ఎం ఎస్ నంబర్ 653 జారీ చేశారన్నారు. సీపీఎస్ విధానంలో ఉద్యోగులు ఉద్యోగ విరమణ అనంతరం పెన్షన్ పొందే అవకాశం లేకపోవడంతో అవసాన దశలో పౌరులకు సామాజిక భద్రత కల్పించేందుకు ప్రభుత్వం తమ సామాజిక బాధ్యతగా ప్రతి పౌరుడికి పెన్షన్ ఇవ్వాలని ఆదేశిక సూత్రాల్లో పేర్కొన్న నిబంధనలకు అనుగుణంగా ఉద్యోగుల సమస్యలు, డిమాండ్లను పరిగణలోకి తీసుకొని, వారి సమస్యలు పరిష్కరించి, గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో సైతం పేర్కొన్నట్లుగా కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఓల్డ్ పెన్షన్ స్కీమ్ అధ్యయనం చేపట్టి, విశ్రాంత ఉద్యోగులకు సామాజిక భద్రత కల్పించడ ంతోపాటు, ఆత్మగౌరవంతో జీవించగలిగే పరిస్థితులు నెలకొల్పేందుకు తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాసిన లేఖలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సూచించారు.

# శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలి.

**- వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి**

**సూర్య రుద్రంగి**

నేర రహిత సమాజమే లక్ష్యమని, శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలని వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి అన్నారు. బుధవారం రుద్రంగి పోలీస్ స్టేషన్ తనిఖీ చేసి కార్యాలయంలోని కేసులకు సంబంధించిన రికార్డులు, రిసెప్షన్, లాకప్, టెక్నికల్ రూం, పరిసరాలను వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి పరిశీంచారు. ఈ సందర్భంగా శేషాద్రిని రెడ్డి మాట్లాడుతూ శాంతి భద్రతకు పోలీస్ శాఖ ఎల్లవేళలా కృషి చేస్తుందన్నారు. ఏదైనా సమస్య వచ్చిన ఇబ్బందికర పరిస్థితుల్లో 100కు డయల్ చేస్తే 5 నిమిషాల్లో పోలీసులు మీ దగ్గరకు చేరుకుంటారన్నారు. యువత నేరాలకు దూరంగా ఉండాలని సూచించారు. మైనర్లు వాహనాలు.



నడుపుతూ పట్టుబడిన, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన కేసులు నమోదు చేస్తామన్నారు. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే ఇక నుండి నడిపిన వారితో పాటు వాహన యజమానులపై కూడా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. సైబర్ క్రైమ్, నకిలి ఏంజెట్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని యువకులకు, ప్రజలకు సూచించారు. యువత డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. డ్రగ్స్, గంజాయి గురించి తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, యువత, ప్రజలు నేరాలకు దూరంగా ఉండాలని సూచించారు. పోలీస్ విధులకు సంబ్బందించి సిబ్బందికి పలు సూచనలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ అశోక్ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఈవీఎం గోదామును పరిశీలించిన జిల్లా కలెక్టర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ కలెక్టరేట్ సమీపంలో ఉన్న ఈవీఎం గోదామును జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి బుధవారం పరిశీలించారు. రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో గోదాంలో భద్రపరిచిన ఈవీఎంలను పర్యవేక్షించారు. ఈవీఎంలకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈవీఎంలు భద్రంగా ఉండేలా ఎప్పటికప్పుడు ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మి కిరణ్, ఆర్డిఓ కే మహేశ్వర్, కలెక్టరేట్ ఏవో సుధాకర్, కరీంనగర్ అర్బన్ తహసిల్దార్ రమేష్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి జాగిరం శ్రీకాంత్, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్, బిజెపి ప్రతి నిది నాంపల్లి శ్రీనివాస్, టిడిపి ప్రతినిధి కళ్యాడపు ఆగయ్య, పాల్గొన్నారు.

## తాటిచెట్టు పైనుండి జారి గీతకార్మికుడికి తీవ్ర గాయాలు

**- హాస్పటల్ కు తరలింపు**

**సూర్యకోనరావుపేట**



తాటి చెట్టు పైనుండి జారిపడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలయ్యాయి. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం ధర్మారం గ్రామానికి చెందిన అతికం శ్రీనివాస్ గౌడ్ రోజు మాదిరిగానే తాటి చెట్టు ఎక్కి ప్రమాదవ శాత్తు మోకుజారి కిందపడడంతో తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు శ్రీనివాస్ కు స్థానికంగా ప్రథమ చికిత్స అందించి సిరిసిల్ల ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించారు. వైద్యులు పరీక్షించి ముఖానికి తీవ్ర గాయాలై ఎముకకు క్రాక్ వచ్చిందన్నారు. ఐసీయు లో ఉంచి చికిత్స అందిస్తున్నారు. తీవ్ర గాయాలైన గీత కార్మికుడిని ప్రభుత్వం ఆదుకోవాలని గౌడ సంఘం నాయకులు , గ్రామస్తులు కోరుతున్నారు.

## బైకులు డి కొన్నిఇద్దరికీ గాయాలు

**సూర్య శంకరపట్నం**

రెండు బైకులు డి ఇద్దరికీ గాయాలు. వివరాల్లోకి వెళితే శంకరపట్నం మండలం పరిధిలోని మొలంగూర్ ఎక్స్ రోడ్ వద్ద సైదాపూర్ మండల బూడిద పల్లి గ్రామానికి చెందిన పడాల వెంకటస్వామి( 53 )తన భార్య రాజేశ్వరితో కలిసి బుధవారం మొలంగూర్ గ్రామానికి వెళుచుండగా పైపుతో ఎదురుగా వస్తున్న మొలంగూర్ గ్రామానికి చెందిన తడిగొప్పుల సంపత్ (50 ) అదుపుతప్పి రెండు బైకులు ఢీకొనడంతో పడాల వెంకటస్వామికి సంపత్ కు స్వల్ప గాయాల అవడంతో అక్కడి స్థానికులు చూసి 108 ఫోన్ చేయడంతో 108 సిబ్బంది ఈఎంటి సతీష్ రెడ్డి పైలెట్ గోపికృష్ణ సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను అంబులెన్స్ లో ప్రథమ చికిత్స అందిస్తూ హుజురాబాద్ ఏరియా హాస్పిటల్ కి తరలించడం జరిగింది.



## ప్రమాదవశాత్తు బావిలో పడి బాలిక మృతి

**సూర్య రుద్రంగి**



ప్రమాదవశాత్తు బావిలో పడి బాలిక మృతి చెందిన ఘటన రుద్రంగి మండలం వీరునితండా గ్రామంలో చోటుచేసుకుంది. రుద్రంగి ఎస్ఐ అశోక్ తెలిపిన వివరాల ప్రకారం రుద్రంగి మండలం వీరునితండా గ్రామానికి చెందిన గుగులోత్ నక్షత్ర(14) బుధవారం మధ్యాహ్నం తన స్నేహితురాలతో కలిసి సమీపంలో ఉన్న బావిలో ఈత కొరకు వెళ్లి బావిలో దిగి ఈత రాక నీటిలో మునిగి మృతి చెందిందని తెలిపారు. వేములవాడ మండలం మర్రిపల్లి గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న నక్షత్ర మంగళవారం జరిగిన శీతల పండుగకు వచ్చి ఈత కోసం వెళ్లి బావిలో పడి మృతి చెందడంతో బాలిక కుటుంబ సభ్యులు బోరున విలపించారు. మృతురాలి తల్లి గుగులోత్ అనిత ఫర్యాదు మేరకు దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అశోక్ తెలిపారు.

# చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన జనక్ ప్రసాద్

## -జనక్ ప్రసాద్ కు సముచిత స్థానం -మంత్రి శ్రీధర్ బాబు

**సూర్య-గోదావరిఖని:**





తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ గా కార్మిక నేత బి.జనక్ ప్రసాద్ బుధవారం హైదరాబాదులోని రాష్ట్ర కార్మిక శాఖ కమిషనర్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, టిపిసిసి ప్రచార కమిటీ అధ్యక్షులు మధు యాష్కీ గౌడ్ హాజరై జనక్ ప్రసాద్ ను సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ కార్మికుల హక్కుల సాధన, సదుపాయాల కల్పన కోసం రాజీలేని పోరాటాలు చేసిన జనక్ ప్రసాద్ సేవలు గుర్తించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయనకు సముచిత స్థానం కల్పించిందని అన్నారు. కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ గా కార్మికుల ప్రయోజనాల కోసం తీసుకునేటువంటి ప్రతి కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం జనక్ ప్రసాద్ కు పూర్తిస్థాయిలో సహకరిస్తుందని, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని, భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని శ్రీధర్ బాబు ఆకాక్షించారు. అనంతరం బాధ్యతలు స్వీకరించిన జనక్ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న కోటి 15 లక్షల మంది కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులు 10 ఏళ్లుగా కనీస వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నారని, గత ప్రభుత్వం వేతనాలకు సంబంధించిన జీవో జారీ చేసినప్పటికీ గత ప్రభుత్వం గెజిట్ ఇవ్వకపోవడం ద్వారా ఆ కార్మికులకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. స్థాయిలో కనీస వేతనాల సలహా మండలి కమిటీ నిర్మాణం పూర్తి అయిన వెంటనే ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులకు మంచి వేతన పెంపు కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ గ్రామ పంచాయతీ వద్ద గురువారం నిర్వహించే ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమాన్ పూర్ మండల తహసీల్దార్ మరియు గ్రామ ప్రత్యేక అధికారి ఆరిపోద్దిన్ ఒక ప్రకటనలో కోరారు. గోదావరిఖని కి చెందిన సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ వారి ఆధ్వర్యంలో గురువారం ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 01.00 గంటల వరకు ఈ మెడికల్ క్యాంప్ నిర్వహించబడుతుందని, తమ తమ ఆధార్ కార్డు తప్పకుండా తీసుకురావాలని కోరారు. ఇందులో వివిధ రకాల ఆరుగురు డాక్టర్లు ఆర్తో గైనకాలజిస్ట్ మరియు జనరల్ సర్జన్ తో పాటు పలువురు వైద్యులు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ మెడికల్ క్యాంప్ ను చుట్టుప్రక్కల గ్రామాల వారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



## స్కైలాబ్ కు నేటికి 45 ఏళ్ళు

### - యావత్ దేశం ఊపిరి పీల్చుకున్న రోజు

**సూర్య, చొప్పదండి**



భారత శాస్త్ర వేత్తలు స్కైలాబ్ అనే ఉప గ్రహం ప్రయోగించగా అది గతి తప్పి భూమి మీద పడే ప్రమాదం తప్పి నేటికి సరిగ్గా 45 ఏళ్ళు. 1979లో అప్పటి శాస్త్ర వేత్తలు స్కైలాబ్ ఉప గ్రహాన్ని నింగిలోకి ప్రయోగించారు. అయితే అది గతి తప్పగా భూమి మీద పడబోతోందని ప్రసార మాధ్యమాల్లో విస్తృత ప్రచారం జరిగింది.దీని ఫలితంగా భూమి మీద ఒక్క ప్రాణి బ్రతకదని అందరూ చని పోతారని ప్రచారం జరగడంతో ప్రజలు తీవ్ర భయబ్రాంతులకు గురయ్యారు.ఈ నేపథ్యంలో డబ్బు, నగలు కొందరు గోతులు తవ్వి దాచుకోగా మరి కొందరు ఎలాగో మనుషులు అందరూ చనిపోతారు కనుక బంధువులు, స్నేహితులు, దగ్గరి వారికి పిలిచి డబ్బు పంచి పెట్టారు. అలాగే కోళ్లు,మేకలతో విందు, మందు పార్టీలు చేసుకున్నారు.అయితే 1979 జులై 11 న శాస్త్ర వేత్తలు సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి ఉప గ్రహాన్ని సముద్రంలో కూల్చి వేశారు. ఈ పరిణామంతో ఊపిరి పీల్చుకున్న ప్రజలు బ్రతికిపోయామని మళ్ళీ సంబరాలు, విందులు చేసుకున్నారు.కాగా స్కైలాబ్ ఘటనతో తీవ్ర భయాఆందోళన కు గురైన ప్రజలు ముప్పు తప్పడంతో సంతోషం వ్యక్తం చేస్తూ జులై 11 న జన్మించిన వారికి స్కైలాబ్ అని నామకరణం చేశారు.ఆ రోజు జన్మించిన వారికి పేరు పెట్టుకున్న వారితో పాటు అప్పటి స్నేహితులు, ఇరుగు పొరుగు వారు ఈ రోజును తప్పక గుర్తు చేసుకుంటారు. నా పేరులో ప్రత్యేకత ఉండడం అదృష్టం ం కందుల స్కైలాబ్ చొప్పదండి మండలం మంగళపల్లె గ్రామానికి చెందిన కందుల స్కైలాబ్ 1979,జులై 11 న జన్మించడం తో వారి తల్లిదండ్రులు స్కైలాబ్ అని పేరు పెట్టారు.అయితే ఈ రోజు తన జన్మదినం కావడం అదృష్టంగా భావిస్తానని స్కైలాబ్ అన్నారు.

## పెద్దమ్మతల్లి ఆలయానికి విరాళం అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం రాజాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో నిర్మిస్తున్న ముదిరాజ్ కుటుంబ సభ్యుల ఆరాధ్య దైవం పెద్దమ్మతల్లీ ఆలయ నిర్మాణం కొరకు పలువురు విరాళం అందజేశారు. పుల్లెల లావణ్య-ప్రభాకర్ రూ.20116/-ను మరియు ఎల్పుల కోమలత- కుమార్ రూ.5016/- , పుల్లెల గట్టుమల్లు రూ.1016/- చందాలను అందజేశారు. వారికి వారి కుటుంబ సభ్యులకు పెద్దమ్మ తల్లి కృపా కటాక్షం కలిగి ఉండాలని, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో కలకాలం ఉండాలని కోరారు. విరాళం అందజేసిన వారికి రాజాపూర్ ముదిరాజ్ సంఘం తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కుల పెద్దలు కలవేన శ్రీకాంత్, ,కలవేన సదానందం, గరిగంటి సాయిలు, పుట్ట రవి, కలవేన రమేష్, అనవేన శ్రీకాంత్, నంది సంపత్, తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా జన్మదిన వేడుకలు

**సూర్య-పెద్దపల్లి టౌన్**

తెలంగాణ ఎన్జీవోల సంఘం ఆధ్వర్యంలో టిఎన్జీవో అధ్యక్షుడు ఎంప్లాయిస్ జేఏసీ ఛైర్మన్ బొంకూరి శంకర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ఎన్జీవోల సంఘం కార్యదర్శి మేనేని సందీప్ రావు అధ్యక్షతన కలెక్టరేట్లో గల వెంకటేశ్వర స్వామి కళ్యాణమండపం యందు అందరూ ఉద్యోగుల మధ్యలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్ఫూర్తి మానసిక వికలాంగుల ఆశ్రమంలో 50 మంది మానసిక వికలాంగులకు అన్నదాన కార్యక్రమం చేశారుఈ కార్యక్రమంలో తెలంగాణ ఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ అందరూ ఉద్యోగులు తనపై చూపెడుతున్నా అభిమానానికి చాలా సంతోషంగా ఉందని అన్నారు అలాగే ఎంప్లాయిస్ సమస్యల గురించి మాట్లాడుతూ చాలా సమస్యలు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు ఉద్యోగులకు సంబంధించిన సిపిఎస్ అంశం , ఉద్యోగులకు సంబంధించిన పి.ఆర్.సి , ఉద్యోగులకు సంబంధించిన డీఏ లు, 317 జీ వో సవరణ మరి చాలా సమస్యలు పెండింగ్లో ఉన్నాయి వాటన్నిటిని త్వరగా తీర్చాలని ముఖ్యమంత్రి ని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు అందించడంలో ఉద్యోగులు కష్టపడి పని చేస్తున్నారు. ప్రభుత్వానికి అండగా ఉండి ప్రజల సంక్షేమానికి ముందు వరుసలో ఉంటామని తెలిపారు . ఎన్నికల సమయంలో ఉద్యోగులకు ఇచ్చినటువంటి అన్ని హామీలను త్వరలో పరిష్కరించాలని కోరారు ఈ యొక్క కార్యక్రమంలో తెలంగాణ ఎన్జీవోల సంఘం కార్యదర్శి మేనేని సందీప్ కోశాధికారి శ్రీనివాస్ పిస్క సత్యనారాయణ మహేందర్ రెడ్డి ప్రవీణ్ సురేష్ అంజి కొమురయ్య అనిత స్వప్న సునీత టీఎస్ ఎన్పీడీసీఎల్ సుదర్శన్ డిటీ ఓ కరుణాకర్ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడు తూము రవీందర్ అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు

## దొంగతనం చేసిన వ్యక్తి అరెస్ట్....

### - ఎస్సై రామ్మోహన్

**సూర్య గంభీరావుపేట**



హెూటల్ లో దొంగతనం చేసిన వ్యక్తిని పట్టుకొని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై రామ్మోహన్ వెల్లడించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. గంభీరావుపేట మండలం నాగంపేట గ్రామానికి చెందిన శమలేటి రాజేందర్ హెూటల్ నడుపుకుంటూ జీవిస్తున్నాడు. బుధవారం రోజున గుర్తుతెలియని వ్యక్తులు రాత్రి సమయంలో హెూటల్ డోర్లు పగలగొట్టి గల్ల పెట్టే నుండి 4 వేల రూపాయలు దొంగిలించారు. బాధితుడు రాజేందర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా,పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. వెంటనే రంగంలోకి దిగిన ఎస్సై రామ్మోహన్ సిబ్బందితో కలిసి 24 గంటలలో దొంగతనం చేసిన వ్యక్తి అదే నాగంపేట గ్రామానికి చెందిన జక్కుల రవికుమార్ అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించామని పేర్కొన్నారు.

## బొగ్గు గనుల వేలాన్ని వెంటనే రద్దు చేయాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

కేంద్ర ప్రభుత్వం బొగ్గు గనుల వేలాన్ని వెంటనే రద్దు చేయాలని జేఏసీ నాయకులు అన్నారు. బొగ్గు గనుల ను వేలం వేయడాన్ని నిరసిస్తూ ఆర్జీ-3 జిఎం కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. బొగ్గు గనుల వేలాన్ని నిలిపివేయాలని బేషరతుగా సింగరేణి సంస్థకు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని నిర్ణయానికి వ్యతిరేకంగా ధర్నా చేసి పర్సనల్ డిజిఎం ముప్పిడి రవీందర్ రెడ్డి కి వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎం.ఆర్.సి. రెడ్డి, జూపాక రామచందర్, డి.టి. రావు, గంగాధర్, నరేష్, సంపత్, ఫోను కనకయ్య, డి.కొమురయ్య, కుమార్, పాషా, తదితరులు పాల్గొన్నారు.



## కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో పనిచేసే కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిఅండ్ఎండి నేనావత్ బలరాం నాయక్ ని ఐఎన్టియుసి కాంట్రాక్టు కార్మికుల సంఘం నాయకులు కోరారు. సిఅండ్ఎండి నేనావత్ బలరాం నాయక్ ని బుధవారం ఐఎన్టియుసి కాంట్రాక్టు కార్మికుల సంఘం రామగిరి మండల అధ్యక్షులు ఉడుత శంకర్, జిల్లా జనరల్ సెక్రెటరీ బండ కిరణ్ రెడ్డి, ఉపాధ్యక్షుడు మల్లూరి మల్లారెడ్డి లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛము అందచేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. బెల్ట్ క్లీనింగ్ కాంట్రాక్టు కార్మికులకు అన్ స్కిల్డ్ వేతనాలు ఇస్తున్నారని, సెమి స్కిల్డ్ వేతనాలు ఇవ్వాలని, కాంట్రాక్టు కార్మికులకు పెనాల్టీ తీసేయాలని కోరారు. సమస్య పరిష్కారం కొరకు తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## గ్రూప్-1 మెయిన్స్ కు ఉచిత శిక్షణ దరఖాస్తులకు ఆహ్వానం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

గ్రూప్-1 మెయిన్స్ కు ఎంపికైన అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు కరీంనగర్ బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ రవి కుమార్ బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి కరీంనగర్, పెద్దపల్లి , జగిత్యాల జిల్లాలకు చెందినఔత్సాహికులు నేటి నుంచి తమ దరఖాస్తులను వెబ్ సైట్ www.tgbc studycircle.cgg.gov.in లో ఈ నెల 19వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. 75రోజులపాటు నిర్వహించే శిక్షణ ఈ నెల22న మొదలవుతుం దని,అభ్యర్థుల తల్లిదండ్రుల వార్షికాదాయం రూ.5 లక్ష లోపు ఉండాలి.ఎంపికైన వారికి శిక్షణకాలంలో నెలకు రూ.5000 ఉపకార వేతనంఅందజేస్తారు.ఈ ఉచిత శిక్షణ హైదరాబాద్ సైదాబాద్ లోని టీజీ బీసీ స్టడీ సర్కిల్ (రోడ్ నం:8, లక్ష్మీనగర్), ఖమ్మంలోని టీజీ బీసీ స్టడీసర్కిల్ లలో అందజేస్తారు. మరింత సమాచారంకోసం 040-24071178 నంబర్ ను సంప్రదించాలని సూచించారు.